RNI: TELTEL12215

https://youtube.com/@PrabhathasuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

RANGAREDDY, EDITION : 01, VOLUME :195 EDITOR: CHERUKU UPENDAR, DATE : THURSDAY 30 NOVEMBER 2023 PAGES:4 RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 195 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : గురువారం 30 నవంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## టీమిండియా హెడ్ కోచ్ గా మళ్లీ ద్రావిడే

**ద్రావిడ్ తో పాటు ఇతర సహాయక సిబ్బంది కాంట్రాక్టు కూడా పొడిగింపు**

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు




టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్ కాంట్రాక్టును భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) పొడిగించింది. దాంతో వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్ కప్ కు కూడా ద్రావిడే కోచ్‌గా కొన సాగుతాడు. వాస్తవానికి కోచ్ గా ద్రావిడ్ పదవీకాలం వరల్డ్ కప్ తో ముగిసింది. మళ్లీ కోచ్ గా

మిగతా 2లో



# ఐతే గెలిపించండి.. లేదా ఓడించండి నోటా మాత్రం వద్దు




- ▶ దుర్మార్గ, అహంకార నాయకులను ఓడిద్దాం
- ▶ నియంత పాలనను అంతమొందిద్దాం

## ఉత్తమ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరావు పిలుపు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

**ఒక్కసారి ఆలోచించండి..!**
ఒకసారి భిన్నంగా ఆలోచించి చూడండి.! ఎన్నికలు రాగానే నోటాకు ఓటు వేద్దాం, చైతన్యం చూపిద్దాం అనే నీతిబోధలు మీడియాలో స్టార్ట్ అవుతాయి.. అక్కడికే ఓటరు ఎందుకు ఆగిపోవాలి..? బిట్ బియాండ్ దట్. అంతకుమించి ఎందుకు ఆలోచించొద్దు..? నోటా దగ్గరే మనం ఆగిపోతే అది ఓ తప్పుడు అవగాహన కాదా..? ఈ కోణంలో ఎందుకు ఆలోచించకూడదు..? నిజంగా నోటాకు ఓటు వేయడం అనేది ఓ చైతన్య సూచిక..? ఎవరో ఏదో దేశంలో ప్రవేశపెట్టిన ఈ 'నోటాకు ఓటు' **అనేది ఓటరు చైతన్యానికి ప్రతీకేనా..?**

ఇది నోటాకు వ్యతిరేకమేమీ కాదు
దానికే ఓటు వేయాలని అనుకుంటే వేద్దాం.. అందులో మీ.. తప్పేమీ లేదు., కానీ ఓటు వేయడం అంటేనే ఎవరినైనా గెలిపించాలి..! లేదా ఎవరినైనా ఓడించాలి..! మన ఓటు వీటిలో దేనికీ పనికి రానప్పుడు.. పనికిరాని ఓటు వేయడం అంటే 'నోటా' అనే ఓ నిష్ఫల ఓటింగు కోసం, రిస్కు తీసుకుని పోలింగ్ కేంద్రానికి వెళ్లడం దేనికి...? ఆవేశంగా చెప్పటం లేదు. ఓ పరిశోధన పాత్రికేయుడిగా తీవ్రంగా ఆలోచించి చెపుతున్నా.. ఒకసారి వినండి.

**ఓసారి విశ్లేషించుకుందాం..:** ఓటు వేయడం మన కర్తవ్యమే., కానీ ఎందుకు వేయాలి..? ఇప్పుడు పాలించేవాడు సరిగ్గా లేడు అనుకున్నప్పుడు, ప్రత్యామ్నాయం కోసం ఓటు వేయాలి. లేదు.. బాగానే పనిచేస్తున్నాడు అనుకుంటే తనను మళ్లీ ఎన్నుకుని, భుజం తట్టడానికి ఓటు వేయాలి.. యెహే, అభ్యర్థుల్లో ఎవరూ సరిగ్గా లేరు..! అందరూ అలాంటోళ్లే అనుకుంటే.. ?వాళ్లలో బెటర్ పర్సన్‌ను ఎంచుకుని ఓటు వేయాలి..? 'నోటా'కు వేస్తే ఏమొస్తుంది..?

**చెల్లని ఓట్లు వేయడం ఎలాగో..:**
'నోటాకు ఓటు వేయడం కూడా అలాగే.. చెల్లని ఓటు

> **(గద్దె ఎక్కగానే నియంతల్లా వ్యవహరించే నీచులను ఓడించండి, ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాపాడుదాం)**

వేయడానికి ఓటరు ఎందుకు ప్రయాసపడాలి..? పోలింగ్ శాతం పెరిగినట్టు చూపడానికా..? అంత అవసరం ఏమీ లేదుగా.! మన వ్యవస్థలో పోలింగ్ శాతం ఎంతయినా పర్లేదు..(మనల్ని అడిగేటోడు ఎవడు..?) ఇద్దరు అభ్యర్థులుండి, పది ఓట్లు పడితే.. ఆరు వచ్చినోడిదే గెలుపు..అంతే.,పైగా సగం ఓటు రావాలని కూడా ఏమీలేదు.! ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా సరే, గెలుపు గెలుపే.! ఆ వెధవ గెలుపు ఐదేళ్లు భరించాల్సిందే.!

మరి ఏ ఎమ్మెల్యే ఉంటే ఏమిటి అంటారా..?
గెలిచిన తర్వాత ఐదేండ్లు అడుక్కుందామా.. పూర్తిగా ఈ ఆలోచన సరికాదు. ఒక శాసనసభ ఎన్నికలో అధికార పార్టీకి తక్కువ సీట్లు వస్తే అది ప్రజల్లో వ్యక్తమయ్యే వ్యతిరేకతకు సూచిక అవుతుంది. అధికార పార్టీని నేలమీదకు తీసుకురాగలదు మీ ఓటు. కాదు, కాదు, ప్రభుత్వం బాగా పనిచేస్తుందీ అనుకుంటే, అనుకున్న సీట్లు గనుక గెలిస్తే, అది ప్రజల్లో సంతృప్తికి సూచిక అవుతుంది. మంచి పనితీరుకు గుర్తింపు అవుతుంది. అందుకని ఓటు అవసరమైతే భుజం తట్టేలా ఉండాలి లేదా భుజం మెలితిప్పి, వీపు మీద ఒక్కటి బలంగా చరిచేలా ఉండాలి.

**పోనీ, ధైర్యంగా..**
ఈ వ్యయప్రయాసల ఎన్నికల్లో నిలబడిన ఓ స్వతంత్రుడికి ఓటేసి వెన్ను తట్టండి. రాజకీయాల్లో కొనసాగేందుకు ఉత్సాహం ఇస్తుంది. ఓ చిన్న పార్టీకి వేయండి, ఇంకా బలపడే ప్రయత్నం చేస్తుంది. నోటా వీటిలో ఏదీ చేయలేదు కదా.! ఇప్పుడు చెప్పండి.? నోటాకు ఓటేద్దామా..? ఉన్నవారిలోనే ఒకరిని ఎంచుకుందామా..? **వాట్ టు డూ.. వాట్ నాట్ టు డూ..**

> **ఓటు అంటేనే నచ్చనోడిని ఓడించాలి.. నచ్చినోడిని గెలిపించాలి.. అంతే తప్ప ఓటు వేయకుండా ఉండటం అనేది పెద్ద తప్పు. ఎవ్వడు నచ్చకపోతే 'నోటా' కూడా ఉందిగా..! నోటాకు ఓటు వెయ్యొచ్చు. కానీ నోటాకు వెయ్యడం వళ్ళ ఏం ఉపయోగం ?**
>
> **ఒకసారి భిన్నంగా ఆలోచించి చూడండి.! ఎన్నికలు రాగానే నోటాకు ఓటు వేద్దాం, చైతన్యం చూపిద్దాం అనే నీతిబోధలు మీడియాలో స్టార్ట్ అవుతాయి.. అక్కడికే ఓటరు ఎందుకు ఆగిపోవాలి..? బిట్ బియాండ్ దట్. అంతకుమించి ఎందుకు ఆలోచించొద్దు..? నోటా దగ్గరే మనం ఆగిపోతే అది ఓ తప్పుడు అవగాహన కాదా..? ఈ కోణంలో ఎందుకు ఆలోచించకూడదు..? నిజంగా నోటాకు ఓటు వేయడం అనేది ఓ చైతన్య సూచిక..? ఎవరో ఏదో దేశంలో ప్రవేశపెట్టిన ఈ 'నోటాకు ఓటు' అనేది ఓటరు చైతన్యానికి ప్రతీకేనా..?**

## 7 గంటల నుంచి ఓటింగ్ షురూ




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని సీఈఓ వికాస్‌రాజ్ తెలిపారు. బుధవారం నాడు సీఈఓ కార్యాలయంలో ఏబీఎన్‌తో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలల్లో నాలుగు వేలకు పైగా అత్యంత సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నాయని చెప్పారు. అక్కడ అదనపు బలగాలతో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వికాస్‌రాజ్ తెలిపారు. అదనపు బలగాలతో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. రిగ్గింగ్ జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలకు సంబంధించి మాకు కొన్ని ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. వెబ్ కాస్టింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులు మానిటరింగ్ చేస్తామన్నారు. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని

మిగతా 2లో

# నేడే తెలంగాణలో పోలింగ్

## రాష్ట్ర వ్యాప్తంగా 35,655 కేంద్రాల ఏర్పాటు

- ▶ 119 అసెంబ్లీ స్థానాలు 2,290 మంది అభ్యర్థులు
- ▶ 3,26,18,205 మంది ఓటర్లు
- ▶ భారీ బందోబస్తు
- ▶ నలుగురు పోలీస్ అధికారులపై వేటు
- ▶ డేగకన్నుతో ఎన్నికల సంఘం నిఘా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్థానాల పోలింగ్‌కు సర్వం సిద్ధం అయ్యింది. బుధవారం ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి ఎన్నికల సామాగ్రితో సిబ్బంది పోలింగ్ స్టేషన్లకు చేరారు. గురువారం ఉదయం 5.30 గంటలకు రాజకీయపార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఉదయం 7 గంటల నుంచి జనరల్ పోలింగ్ ప్రారంభమవుతుంది. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ బూత్‌ల్లో ఎంతమంది ఉంటే, వారందరూ ఓటు హక్కు వినియోగిం చుకొనే వరకు పోలింగ్ కొనసాగుతుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. 119 అసెంబ్లీ స్థానాలకు 2,290 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 3,26,18,205 మంది ఓటర్లు వారి భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచేం దుకు కేంద్ర ఎన్నికల సంఘం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా గురు వారం అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్, ఐటీ సంస్థలకు సెలవులు ప్రకటించింది. నిబంధన లు ఉల్లంఘిస్తే కేసులు తప్పవని హెచ్చరించింది. ప్రజలందరూ ఓటు హక్కు ను స్వేచ్ఛగా వినియోగిం చుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 3వ తేదీ కౌంటింగ్ జరుగుతుంది. 49 ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మరోవైపు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా, పక్షపాతంతో వ్యవహరించారని నలుగురు పోలీస్ అధికారులను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు సస్పెండ్ చేశాయి. వరంగల్ అర్బన్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఇన్స్‌పెక్టర్ ఏ అంజిత్‌రావును ఆ జిల్లా డీసీపీ జీ అంజన్‌రావు సస్పెండ్ చేశారు. మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి తరఫున ఆయన కారులో డబ్బును తరలిస్తున్నారనే ఆరోపణలు

మిగతా 2లో

## 7 గంటల నుంచి

# ఓటింగ్ షురూ

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. 375 కేంద్ర బృందాలు , 45 వేలకు పైగా పోలీసు సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఉన్న ఇబ్బందులపై ప్రత్యామ్నాయం చూపించామని అన్నారు. ఏజెన్సీ ఏరియాల్లో భద్రతా మరింత కట్టుదిట్టం చేశామని సీఈఓ వికాస్‌రాజ్ పేర్కొన్నారు.

## టీమిండియా హెడ్ కోచ్ గా మళ్లీ ద్రావిడే

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగేందుకు ద్రావిడ్ సుముఖంగా లేడంటూ వార్తలు వచ్చాయి. అయితే, పలు సంప్రదింపుల అనంతరం కోచ్ గా కొనసాగేందుకు ద్రావిడ్ అంగీకరించడంతో బీసీసీఐ ప్రకటన చేసింది. టీమిండియా హెడ్ కోచ్ గా రాహుల్ ద్రావిడ్ కొనసాగుతాడని, ఇతర సహాయక సిబ్బంది కాంట్రాక్టును కూడా పొడిగిస్తున్నామని బోర్డు వెల్లడించింది. ద్రావిడ్ తో చర్చలు ఫలప్రదం అయ్యాయని తెలిపింది.

## తెలంగాణలో మరో రెండు రోజులు వర్షాలు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** తెలంగాణలో మరో రెండు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ వెల్లడించింది. మంగళవారం నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిశాయి. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేటలో అత్యధికంగా 5.1సెం.మీ.లు, నిజామాబాద్ నార్త్‌లో 4.35సెం.మీ.లు, నిజామాబాద్‌లో 3.93సెం.మీ.లు, నిజాంపేటలో 3.58సెం.మీ.లు, కల్దుర్తి, గోపన్‌పల్లిలలో 3.45సెం.మీ.లు, చిన్నమావంధిలో 3.15సెం.మీ.ల వర్షాపాతం నమోదైంది.

## ఉన్నత విద్యలో ముస్లింలు వెనుకంజ

### - ఎస్సీ,ఎస్టీల కంటే పడిపోయిన విద్యారేటు : కేంద్రం నివేదిక



**న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు:** భారతదేశంలో ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడంలో వెనుకబడుతున్నట్లు నివేదికలు స్పష్టం చేశాయి. ఏడాదికేడాదికి ఉన్నత విద్యను చదివే వారిసంఖ్య గణనీయంగా పడిపోతుందని ఇండియా సర్వే ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏఐఎస్‌హెచ్‌ఈ)యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యూడీఐఎస్‌ఈపీ) లు విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసింది. 18-23 సంవత్సరాల వయస్సు గల ముస్లిం విద్యార్థుల విద్యపై విశ్లేషణ జరిపి సేకరించిన ఆధారాల ప్రకారం 2020-21లో గత ఏడాది కంటే 8.5 శాతం తగ్గింది. 2019-20లో 21 లక్షల మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్య కోసం దరఖాస్తు చేసుకోగా, 2020-21 నాటికి వారి సంఖ్య 19.21 లక్షలకు పడిపోయింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ మాజీ ప్రొఫెసర్ అరుణ్ సి.మెహతా "భారతదేశంలో ముస్లిం విద్య స్థితి" అనే నివేదికను రూపొందించారు. 2016-17లో 17,39,218 మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యలో చేరగా, 2020-21 నాటికి వారి సంఖ్య 19,21,713కి పెరిగింది. అయితే 2019-20లో 21,00,860 మందికి చేరగా, 2020-21లో 19,21,713 మందికి పడిపోయింది. ఉన్నత విద్యలో షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగల కంటే ముస్లింలు వెనుకబడి ఉన్నారు. దరఖాస్తు చేసుకున్న మొత్తం విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే ఉన్నత విద్యలో చేరిన ముస్లిం విద్యార్థుల శాతం కూడా స్వల్పంగా తగ్గింది, ఇది 2016-17లో 4.87 నుండి 2020-21లో 4.64కి పడిపోయింది. మొత్తం నమోదు చేసుకున్న 6.67 కోట్ల మంది ముస్లిం విద్యార్థులలో ఎగువ ప్రాథమిక స్థాయిలో (6-8వ తరగతి) దాదాపు 14.42శాతం ఉండగా, ద్వితీయ స్థాయిలో (9-10వ తరగతి) 12.62శాతం, ఉన్నత మాధ్యమిక స్థాయిలో (11-12వ తరగతి) స్వల్పంగా తగ్గి 10.76 శాతం గా ఉందని నివేదిక పేర్కొంది. సెకండరీ లెవల్‌లో చేరిన ముస్లిం విద్యార్థుల్లో 18.64 శాతం మంది విద్యకు దూరమవుతున్నారని, మొత్తం విద్యార్థుల్లో వీరి డ్రాపౌట్ రేటు 12.6 శాతం కంటే ఎక్కువగా ఉందని నివేదిక పేర్కొంది. అస్సాం (29.52శాతం), పశ్చిమ బెంగాల్ (23.22 శాతం ) ముస్లిం విద్యార్థులలో అధిక డ్రాపౌట్ రేటు నమోదు కాగా, జమ్మూ మరియు కాశ్మీర్‌లో 5.1 శాతం మరియు కేరళలో 11.91శాతం నమోదయ్యాయి."సమగ్ర విధానాలను అమలు చేయడం ద్వారా అంతరాలను తగ్గించడంలో , అందరికీ సమాన విద్యా అవకాశాలను అందించడంలో సహాయపడుతుంది" అని నివేదిక స్పష్టం చేసింది. తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు కావడంతో ఉన్నత విద్యకు ఖర్చును భరించలేకపోతున్నారని, ఈ సమస్యను పరిష్కరించడానికి .. అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాల్సి వుందని పేర్కొంది. ముస్లిం విద్యార్థుల కోసం కేటాయించిన స్కాలర్‌షిప్‌లు, గ్రాంట్లు , ఆర్థిక సహాయ అవకాశాల సంఖ్యను గణనీయంగా పెంచాల్సి వుందని తెలిపింది. దీంతో అర్హులైన అధిక శాతం మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవకాశం కలుగుతుందని నివేదిక సూచించింది.

# నేడే తెలంగాణలో పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నగర శివార్లలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన వాహనాన్ని అడ్డుకొని, నిలదీయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా వరంగల్ హెడ్ క్వార్టర్స్ వదిలి వెళ్లారనే కారణంతో అంజిత్‌రావును సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. మరో కేసులో హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎమ్ వెంకటేశ్వర్లు, చిక్కడపల్లి ఏసీపీ ఏ యాదగిరి, ఇన్స్‌పెక్టర్ ఎస్‌హెచ్ జహంగీర్ యాదవ్‌లను కూడా సస్పెండ్ చేశారు. ముషీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ కుమారుడు ముఠా జయసింహ కారులో రూ.18 లక్షల నగదుతో పట్టుబడ్డారు. ఈ కేసులో జయసింహ పేరును తప్పించి, మరో ఇద్దరిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఆరోపణలు రావడంతో పై అధికారులందరినీ సస్పెండ్ చేసినట్టు సమాచారం.

**మొత్తం ఓటర్లు - 3,26,18,205 మంది**

**పురుష ఓటర్లు -1,63,13,268**

**మహిళా ఓటర్లు - 1,63,02,261**

**18-19 వయసు కొత్త ఓటర్లు - 9,99,667**

**80 ఏండ్లు పై బడిన ఓటర్లు - 4,40,371**

**విదేశీ ఓటర్లు (ఎన్ఆర్ఐ) - 2,944**

**వికలాంగ ఓటర్లు - 5,06,921**

**మొత్తం పోలింగ్ సిబ్బంది - 2,08,000**

**సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు - 12,570**

**వెబ్‌కాస్టింగ్ పోలింగ్ స్టేషన్లు - 27,094**

**కేంద్ర బలగాలు - 375 కంపెనీలు**

**రాష్ట్ర పోలీసులు - 45 వేలు**

**ఇతర శాఖల భద్రతా సిబ్బంది - 3 వేలు**

**టీఎస్ఎస్‌పీ కంపెనీలు- 50**

**పొరుగు రాష్ట్రాల హోంగార్డులు, పోలీసులు - 23,500**

# పోలింగ్‌పై డేగ కన్ను

### గురువారం సాయంత్రం వరకు 144 సెక్షన్

### రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**



రాచకొండ పరిధిలోని మూడు జిల్లాల్లో పోలింగ్‌పై పోలీసులు డేగ కన్ను వేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని, భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా బయటకొచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు తదితర అంశాలపై బుధవారం సీపీ మీడియాతో మాట్లాడారు.

రాచకొండ పరిధిలో 8వేల నుంచి 9వేల మంది వరకు పోలీస్ సిబ్బందితోపాటు 25 కంపెనీల కేంద్ర బలగాలను రంగంలోకి దించామన్నారు. రాచకొండ పరిధిలో యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మూడు జిల్లాల ఉండటంతో పోలింగ్ అనంతరం కట్టుదిట్టమై భద్రతతో ఈవీఎంలను తరలిస్తామని తెలిపారు. మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని, ఈవీఎంల తరలింపు సమయంలో మొదట కేంద్ర బలగాలు ఉంటాయని, వారికి సహాయంగా సివిల్ పోలీసులు పని చేస్తారన్నారు. ప్రతి రూట్‌లో 20 మందికిపైగా పోలీస్ సిబ్బందిని ఉపయోగిస్తున్నామని తెలిపారు. 3411పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరగుతుందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతోపాటు స్థానిక పోలీసులను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సీసీ టీవీ కెమెరాల నిఘా ఉందన్నారు. 30వ తేదీ సాయంత్రం వరకు 144 సెక్షన్ అమల్లో వుంటుందని, ఐదుగురు కంటే ఎక్కువ మంది గుమికూడొద్దన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమన్నారు.

మద్యం దుకాణాలు మూసేశారని, మంగళవారం సాయంత్రం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిని నుంచి రూ.2000వేల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని సీపీ చెప్పారు. మద్యం, డబ్బుల పంపిణీపై ప్రత్యేక నిఘా వేశామన్నారు. క్యూఆర్టీ బృందాలు, సివిల్, ఎస్ఓటీ, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ప్రత్యేక నిఘా వేశాయన్నారు. ఎప్పటికప్పుడూ పరిస్థితులను పర్యవేక్షిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా ఆందోళనకు దిగినా, బెదిరింపులు, ఒత్తిళ్లకు పాల్పడినా ప్రజలు డయల్ 100ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు.

**ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించిన సీపీ**

అసెంబ్లీ పోలింగ్ సందర్భంగా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, ఇబ్రహింపట్నం సీవీఆర్ కళాశాలలో చేపట్టిన భద్రతాఏర్పాట్లను సీపీ పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించినట్టు చెప్పారు. పలుచోట్ల ప్రత్యేక చెక్ పోస్టులుఏర్పాటు చేశామన్నారు. నగదు అక్రమ తరలింపును అడ్డుకోవడానికి చేపట్టినట్టు కమిషనర్ తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వదంతులు షీష్టించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధం

**గజ్వేల్ - ప్రభాత సూర్యుడు**




తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలను గురువారం నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని 9 మండలాల్లో కావాల్సిన ఎన్నికల సిబ్బంది గ్రామాలకు చేరుకున్నారు. శు క్రవారం ఉదయం మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు రెండు లక్షల 74, 654 ఓట్లు ఉండగా ఇందులో మహిళలు 1,38353 మంది ఉండగా, పురుషులు 1,36,294 మంది, ఇతరులు ఏడుగురు ఉన్నారని అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో గజ్వేల్ మండలంలో 82 పోలింగ్ బూతులు ఉండగా, పురుషులు 37,917 ఓట్లు ఉండగా మహిళలు 39,157 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లు 77,079 మంది ఉన్నారు. జగదేవ్పూర్ మండలంలో పోలింగ్ బూతులు 36 ఉండగా పురుషులు 14,718 ఓటర్లు ఉండగా మహిళలు 15,105 మంది ఉన్నారు. మొత్తం 29,823 మంది ఓటర్లు ఉన్నారు. కొండపాక మండలంలో పోలింగ్ బూతులు 31 ఉండగా పురుషులు 12,552 మంది ఉండగా, మహిళలు 12,637 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లు 25,190 మంది ఉన్నారు. కుక్కునూరుపల్లిలో పోలింగ్ బూతులు 19 ఉండగా పురుషుల ఓట్లు 7,072, ఉండగా, మహిళలు 7,209 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లు 14,281 ఉంది ఉన్నారు. మనోహరాబాద్ మండలంలో పోలింగ్ స్టేషన్లో 22 ఉండగా పురుషులు 8,918 ఉండగా, మహిళలు 8,972 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లు 17,890 మంది ఓటర్లు ఉన్నారు. మర్కుకు మండలం లో పోలింగ్ బూతులు 23 ఉండగా పురుషుల ఓట్లు 9,256 ఓట్లు ఉండగా మహిళలు 9,318 ఓట్లు ఉన్నాయి. మండలంలో మొత్తం ఓట్లు 18,574 ఓట్లు ఉన్నాయి. ములుగు మండలంలో పోలింగ్ బూతులు 35 ఉండగా పురుషుల ఓట్లు 14,831 ఓట్లు ఉన్నాయి, మహిళల ఓట్లు 14,473 ఓట్లు ఉన్నాయి. మొత్తం మండలంలో 29,304 ఓట్లు ఉన్నాయి. తూప్రాన్ మండలంలో పోలింగ్ బూతులు 37 ఉండగా పురుషులు 16,299 ఓటర్స్ ఉండగా మహిళలు 16,745 ఓట్లు ఉన్నాయి. మండలంలో 33,045 మంది ఓటర్లు ఉన్నారు. వర్గల్ మండలంలో పోలింగ్ కేంద్రాలు 36 ఉండగా, పురుషులు 14,731 మంది ఉండగా, మహిళలు 14,737 మంది ఓటర్లు ఉన్నారు. మండలంలో మొత్తం 29,468 మంది ఓటర్స్ ఉన్నారు. నియోజకవర్గంలో పోలింగ్ అధికారులు 321, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు 321 మంది, అదనం పోలింగ్ సిబ్బంది 642 మంది ఉన్నారు. నియోజకవర్గంలో 202 సమస్రాత్మకంగా గ్రామాలను ఎన్నికల అధికారులు గుర్తించారు. ఎన్నికల సిబ్బందికి గ్రామాలకు వెళ్లేందుకు బస్సులను అన్ని గ్రామాలకు కేటాయించి సిబ్బందిని పంపడం జరిగింది. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించుకోవాలని గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల అధికారి బన్సీలాల్ తెలిపారు.

**రాయపోల్- ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ సాధారణ ఎన్నికలు ఈ నెల 30న నిర్వహించనున్నారు. జిల్లా యంత్రాంగం ఎన్నికల పోలింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. కొత్త పాత ఓటర్ల తొలగింపులు మార్పులు చేర్పులు సవరణలు చేసి తుది ఓటరు జాబితాను అధికారులు విడుదల చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో మొత్తం దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్, రాయపోల్, చేగుంట, నార్సింగ్, అక్బర్‌పేట, భూంపల్లి ఎనిమిది మండలాలు ఉన్నాయి. నియోజకవర్గంలో మొత్తం 148 గ్రామ పంచాయతీలలో 253 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాలలో మహిళ ఓటర్లు 1,01,081 ఉండగా పురుష ఓటర్లు 97,019 మంది ఉన్నారు. దుబ్బాక నియోజకవర్గం మొత్తం ఓటర్లు 1,98,100 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాయపోల్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు 32 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాలలో 10,682 మంది మహిళలు, 10,442 మంది పురుషులు మొత్తం 21,125 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాయపోల్ మండలంలో వడ్డేపల్లి, అనాజిపూర్, ఎల్కల్, తిమ్మక్‌పల్లి వంటి సమస్యాత్మక గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఐదుగురు పోలింగ్ అధికారులు చొప్పున మొత్తం 160 మంది పోలింగ్ అధికారులు ఎన్నికల విధులు నిర్వహించనున్నారు.

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేత, ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎప్పటికప్పుడు సమ స్యలపై ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు. మద్యం, డబ్బుల పంపిణీ కార్యక్రమాలను అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నియమాలను పటిష్టంగా అమలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శాంతి భద్రతలకు భంగం కలవకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# వచ్చే ఎన్నికల్లో విశాఖ నుంచే పోటీ

**- సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ**

**- అవసరమైతే కొత్త రాజకీయ పార్టీ**




**విశాఖ - ప్రభాత సూర్యుడు:** వచ్చే ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా విశాఖ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నట్లు సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ తెలిపారు. విశాఖలోని విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో తాను విశాఖ నుంచి పోటీ చేయగా సుమారు మూడు లక్షల ఓట్లు వచ్చాయని తెలిపారు. విశాఖ ప్రజలు తనను ఎంతగానో ఆదరించారని చెప్పారు. వారి ఆదరణను చూసి మళ్లీ ఇక్కడి నుంచే పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు తనను ఆహ్వానిస్తున్నాయని, వాటిని పరిశీలిస్తున్నానని చెప్పారు. తనకు పార్టీ నచ్చితే దాని తరుపున పోటీ చేసేందుకు అభ్యంతరం ఉండదన్నారు. రాజకీయాలలో నిజాయితీగా ప్రజాసేవ చేసేందుకు వచ్చే వారికి ప్రజల ఆదరణ ఉంటుందని తెలిపారు. దీనికి రాజకీయాలతో పనిలేదన్నారు. అందుకే తాను కొత్తగా రాజకీయ పార్టీని స్థాపించాలని కూడా ఆలోచిస్తున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కొల్లాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్రంగా పోటీ చేస్తున్న బర్రెలక్కకు (శిరీష) ప్రజల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. ఉన్నత విద్యనభ్యసించి ఉద్యోగం లభించక బర్రెల లక్కగా మారిన ఆమె, ప్రజాసేవ చేయాలని భావించి, ఎన్నికల బరిలోకి దిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఓటర్ల జాబితాలో బోగస్ ఓట్లను కచ్చితంగా తొలగించాలన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. 2న మెగా జాబ్ మేళా పిఎం.పాలెం క్రికెట్ స్టేడియం వెనుక ఉన్న సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాలలో జెడి.ఫౌండేషన్ ఆధ్వర్యాన డిసెంబర్ 2న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వివి.లక్ష్మీనారాయణ ప్రకటించారు. జాబ్ మేళాలో 50కిపైగా కంపెనీలు పాల్గంటాయని తెలిపారు. పదో తరగతి ఆపై విద్యార్హతలున్నవారు జాబ్ మేళాలో పాల్గనవచ్చని చెప్పారు. జాబ్‌మేళాలో ఉద్యోగం సాధించలేని వారికి ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి ఉపాధి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జెడి ఫౌండేషన్ కన్వీనర్ ప్రియాంక దండి, కృష్ణమోహన్, నిశ్చల్, నాగరాజు, సాంకేతిక కాలేజీ ప్రతినిధి కృష్ణకుమార్ పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



**మునిపల్లి - ప్రభాత సూర్యుడు:** ఎన్నికల వేళ ఓ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. మునిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. సార్వ త్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం బుదేరా వద్ద పోలీసులు వాహన తని ఖీలు చేపట్టారు. ఈ క్రమంలో బుదేరాలోని ఓ మద్యం దుకాణం నుంచి 8 కాటన్ల(576 బాటిళ్లు) మద్యాన్ని వికారాబాద్ జిల్లా మర్పల్లి జెడ్పీటీసీ సభ్యులు ఆటోలో తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడింది. మద్యాన్ని స్వాధీనం చేసుకుని.. కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

# తొలి క్యాబినెట్‌లోనే చట్టబద్ధత

## టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి మంత్రివర్గ సమావేశంలోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో, నాంపల్లి దర్గాలో కాంగ్రెస్ మ్యానిఫెస్టో, ఆరు గ్యారంటీల కార్డు ఉంచి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, సీనియర్ నాయకులు అంజన్ కుమార్ యాదవ్, మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను, గ్యారంటీలను అమలు చేస్తామని ప్రమాణం చేసినట్టు తెలిపారు. పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామంటూ సెప్టెంబర్ 17న తుక్కుగూడలో నిర్వహించిన బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని రేవంత్ గుర్తు చేశారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు ప్రతి నెల రూ. 2,500, వంట గ్యాస్ రూ. 500లకే ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి హామీలు సోనియాగాంధీ ఇచ్చారని తెలిపారు. రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ. 15వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు, వరి పంటకు రూ. 500ల బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ 5 లక్షలు, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్టు తెలిపారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ చేయూత పథకం కింద నెలకు రూ 4వేల పెన్షన్, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య బీమా లాంటి పథకాలను అమలు చేస్తామన్నారు.ఎన్నికల సమయంలో కూడా కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో ఈ ఆరు గ్యారంటీలను విస్తృతంగా ప్రచారం చేసిందన్నారు. చార్మినార్ వద్దనున్న బాగ్యలక్ష్మి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. బుధవారం ఉదయం 10.30 గంటలకు కాంగ్రెస్ నాయకలతోపాటు కార్యకర్తలు, నాయకులు గాంధీభవన్‌కు తరలించారు. 144 సెక్షన్ ఉన్నందున గాంధీభవన్ నుంచి బయటకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. దేవాలయానికి వెళ్లి పూజలు చేయడానికి అవకాశం ఇవ్వరా అంటూ పోలీసులను ప్రశ్నించారు. ఎక్కువ మంది ర్యాలీగా వెళ్లడానికి వీలులేదంటూ పోలీసులు వాదించారు. దీంతో పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వాదం కొనసాగింది. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం బాగ్యలక్ష్మి దేవాలయానికి కాకుండా బిర్లా టెంపుల్, నాంపల్లి దర్గా వద్దకు వెళ్లేందుకు కొద్ది మందికి అవకాశం ఇచ్చారు.

# 88 సీట్లతో అధికారంలోకి రాబోతున్నాం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

'రైతుబంధు విషయంలో మంత్రి హరీశ్‌రావు తప్పుగా మాట్లాడినా.. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా ఆయనకే నోటీసులివ్వాలి..? ఆయనపైన్నే చర్యలు తీసుకోవాలి కదా ? అందుకు భిన్నంగా రైతుబంధును ఆపి, అన్నదాతలను శిక్షిస్తే ఎలా?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ 88 సీట్లతో అధికారంలోకి రాబోతోందనీ, కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం కాబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాత్రికేయులతో కేటీఆర్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పీసీసీ చీఫ్ రేవంత్ పోటీ చేసిన రెండు చోట్లా (కొడంగల్, కామారెడ్డి) ఓడిపోబోతున్నారని ఈ సందర్భంగా చెప్పారు. తన నియోజకవర్గమైన సిరిసిల్లలో ఎన్నిక చాలా క్లిష్టంగా ఉందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని విమర్శించారు. ఏ పార్టీకైనా అధికారంలోకి రావటానికి 51 శాతం ఓట్లు చాలని అన్నారు. రకరకాల కారణాల రీత్యా మిగతా 49 శాతం ఓట్లు పడకపోయినా ఫరవాలేదన్నారు. ఈ నేపథ్యంలో తమ పార్టీ 51 శాతం ఓట్లతో అధికారంలోకి రాబోతున్నదని చెప్పారు. అనేక స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ పరస్పరం సహకరించుకుంటున్నాయని విమర్శించారు. అందుకే గోషా మహల్‌తోపాటు బండి సంజరు, ధర్మపురి అర్వింద్ పోటీ చేస్తున్న స్థానాల్లో కాంగ్రెస్ బలహీన అభ్యర్థులను నిలబెట్టిందని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లోని నాంపల్లిలో రోడ్ షో చేపట్టిన రాహుల్ గాంధీ పక్కనే ఉన్న గోషా మహల్‌కు ఎందుకు వెళ్లలేకపోయారని ప్రశ్నించారు. కరీంనగర్, కోరుట్లలో రాహుల్‌తోపాటు రేవంత్ కూడా ప్రచారం చేయలేదని గుర్తు చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబంధించి తాను విసిరిన సవాల్‌కు కాంగ్రెస్ నేతలెవ్వరూ ఇప్పటి వరకూ సమాధానం చెప్పలేదని ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీ తెలంగాణలో చేసిన ఎన్నికల ప్రచారమంతా రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసమేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అయినా గత ఎన్నికల్లో 108 సీట్లలో డిపాజిట్ కోల్పోయిన బీజేపీకి ఈసారి 110 స్థానాల్లో ధరవాతు గల్లంతు కానుందని హెచ్చరించారు.

రాష్ట్రవ్యాప్తంగా సైలెంట్ ఓటు (తటస్థులు) బీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉందనీ, హైదరాబాద్‌లో సైతం తమ పార్టీ గాలి వీయనుందని వివరించారు. మ్యానిఫెస్టోలు, గ్యారెంటీలు, హామీలపై కాకుండా తెలంగాణ ప్రజలకు కేసీఆర్‌పై విశ్వాసముందనీ, అదే ఈ ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించబోతోందని చెప్పారు. 'కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ ఉంది.. కానీ కాంగ్రెస్‌కు మాత్రం వ్యాక్సిన్ అనేదే లేదు అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోంచుకోవాలి

## - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా

**మెదక్ - ప్రభాత సూర్యుడు**

సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నియమావళి అమలులో భాగంగా జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఎపిక్ కార్డ్‌లు పూర్తి చేశామని, 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. భారత్ ప్రజాస్వామ్య దేశమని, ప్రపంచ దేశాలకంటే భారత దేశంలో ఎక్కువ యువత ఉందని, నూతన యువ ఓటర్ దేశానికి, ప్రజాస్వామ్యానికి పునాది వంటి వారన్నారు. ఓటును నిర్లక్షం చేయరాదని, యువత చైతన్యం కావాలని, రాజకీయ నిర్ణయాధికారం యువతదే అని, ఓటు అమ్ముకోవడం నేరమన్నారు. నూతన ఓటరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలన్నారు. కొత్త ఓటరు దేశానికి పునాది లాంటివారన్నారు. యువత వారి తల్లి తండ్రులకు ఓటు గురించి వివరించాలన్నారు. కుల, మత వర్గ, వర్ణ, ప్రాంత, భాష లాంటి తారతమ్య భేదాలు లేకుండా ఓటు వేయాలని తెలిపారు. డబ్బు, మద్యం, ఏదైనా వస్తువుల పంపిణీ జరిగితే, ఏదైనా ఫిర్యాదులు ఉంటే సి విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని, వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నంబర్ 1950



ఫోన్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫోటోతో ఉన్న 13 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ స్టేషన్‌కు తీసుకొని రావాలని తెలిపారు.

### 13 రకాల గుర్తింపు కార్డ్‌లు ఇవే

ఓటర్ ఐడి కార్డ్ (ఎపిక్), ఆధార్ కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డ్, బ్యాంక్ /పోస్ట్‌ఆఫీస్ (ఫోటోతో ఉన్నవి) పాస్ బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, జాతీయ జనాభా రిజిస్టరు జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్ పోర్ట్, ఫోటోతో ఉన్న పించన్ పత్రం, ఉద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాలు, ప్రభుత్వ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన పోటో గుర్తింపు కార్డ్, దివ్యంగుల గుర్తింపు కార్డ్, చట్ట సభలలో సభ్యత్వాన్ని చూపే అధికారిక గుర్తింపు కార్డ్‌లు తీసుకొని పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేయాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి- ప్రభాత సూర్యుడు**



ఎన్నికల విధుల్లో ఉన్న వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సంగారెడ్డి జిల్లాలో గల 5నియోజకవర్గాలైన నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్, సంగారెడ్డి, పటాన చెరు నియోజ కవర్గంలో గల మొత్తం 822-పోలింగ్ లొకేషన్లు, 1437-పోలీంగ్ స్టేషన్స్, 156-రూట్స్ మొబైల్స్ ఉన్నాయన్నారు. శాంతి యుత వాతా వరణంలో ఎన్నికలు నిర్వహించడానికి 2632 మంది పోలీసు సిబ్బంది, 2-ప్లటూన్ల టీఎస్ఎస్పీ సిబ్బంది, 29-క్విక్ రియాక్షన్ టీమ్స్ క్యూ ఆర్‌టి, 6-స్ట్రయికింగ్ ఫోర్స్ 4-స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్‌లతో బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని వివిధ డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసీవింగ్ సెంటర్‌లను సందర్శించి, ఎన్నికల విధులకు హాజరవుతున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి బ్రీఫింగ్ చేస్తు, ఎన్నికలు ప్రశాంతంగా శాంతి యుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల విధులు వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీ స్ సిబ్బంది కేంద్ర బలగాలు, సమన్వయంతో పనిచే యాలన్నారు. ప్రతీ పోలిం గ్ కేంద్రాల్లో ఓటర్లకు, సిబ్బం దికి అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికా రుల తో మాట్లాడి సరిచూసుకోవాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. పోలింగ్ కేంద్రాల విధుల్లో ఉండే సిబ్బంది ఏదైనా సమస్య వస్తే వెంటనే రూట్ మొబైల్ టీమ్‌కు సమచారం అందించాలని.. ప్రతి రూట్ మొబైల్ టీమ్ తమ రూట్‌లో ఎన్ని సాధా రణ పోలింగ్ కేంద్రాలు, ఎన్ని క్రిటికల్ పోలింగ్ కేంద్ర్లాలు, ఉన్నాయో పూర్తి అవగ్న్హహన కలిగి ఉండాల న్నారు. పోలింగ్ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా చూడాలని, ఓటర్లలతో మర్యాదగా మాట్లాడాలని, అనవసర విషయాలు చర్చించొద్దన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ చేసే వారి కోసం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలు గాలిస్తున్నాయన్నారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహిం చేది లేదని, ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఉల్లంగిస్తే వారిపై చట్టరిత్య కఠిన చర్యలుంటా యన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే.. పోలీసులకు సమా చారం అంధించాలని జిల్లా ప్రజాలకు సూచించారు.

## ఎన్నికలు సజావుగా జరగాలి

### రాచకొండ సిపి చౌహాన్ ఐపిఎస్



**ఇబ్రహీం పట్నం-ప్రభాత సూర్యుడు**

రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహన్ ఐపీఎస్ గురువారం జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, ఇబ్రహీంపట్నం సివిఆర్ కళాశాలలోని భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా మీద సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్టుగా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుండి గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు ఎలక్షన్ కేంద్రాల చుట్టూ ప్రక్కల 144 సెక్షన్ విధించినట్లు పేర్కొన్నారు. ప్రజలు అవసరం లేకుండా వీదుల్లో గూమి గూడడం నిషేధించినట్టు, అవసరమైన చోటు చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. అక్రమ నగదు తరలింపును అడ్డుకోవడానికి పలు చర్యలు తీసుకున్నట్టు కమిషనర్ తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సాగునీటి శాఖ కొత్త కార్యదర్శిగా స్మితాసభర్వాల్



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణ సాగునీటిపారుదల అభివృద్ధి,ఆయకట్టు శాఖ కార్యదర్శిగా సీఎంవో కార్యదర్శి స్మితాసభర్వాల్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో నెంబరు 1582ను ఇటీవల విడుదల చేసింది. అలాగే రెవెన్యూ రికవరి శాఖ బాధ్యతలు సైతం స్మితాసభర్వాలే చూస్తారు. ఇకపోతే పర్యావరణం, సైన్స్, సాంకేతిక శాఖ కార్యదర్శిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పూర్తి అదనపు బాధ్యతలు చేపడతారు. మళ్లీ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చేవరకు ఈ జీవో అమల్లో ఉండనుంది. ఇప్పటివరకు ఈ రెండు శాఖల విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ రజత్‌కుమార్ గురువారం ఉద్యోగ విరమణ చేయనున్నారు. 1991బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి రజత్‌కుమార్ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రయివేటు కంపెనీలకు అనుకూలంగా వ్యవహరించారనే విమర్శలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఆయన కూతురి పెండ్లికి ఒక ప్రయివేటు కంపెనీ ఆర్థిక సహకారం అందుకున్నారనే విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. కాగా ఈ విమర్శలను రజత్‌కుమార్ ఖండించారు. ఈ వ్యవహారంలో కేసీఆర్ ప్రభుత్వం అరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చిందనే ప్రచారం సాగునీటి శాఖలో ఇప్పటికే ఉన్నది.

## ఓటేసేందుకు అమెరికా నుంచి తెల్దారుపల్లికి..

**ఖమ్మం - ప్రభాత సూర్యుడు:** జిల్లా ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన యల్లంపల్లి సందీప్ అమెరికాలోని చికాగోలో ఉంటున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కునునవతెలంగాణ-ఖమ్మంరూరల్ ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన యల్లంపల్లి సందీప్ అమెరికాలోని చికాగోలో ఉంటున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు తెల్దారుపల్లికి వచ్చాడు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ.. అమెరికాలో ఎన్నో ముఖ్యమైన పనులు ఉన్నా ఐదేండ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ఓటు వేసేందుకు సొంత ఊరికి ప్రత్యేకంగా వచ్చినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సందీప్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సందీప్‌ను అభినందించారు.



## చరిత్ర మలుపు తిప్పిన రోజు నవంబర్ 29

### - మంత్రి హరీశ్ రావు



**సిద్దిపేట- ప్రభాత సూర్యుడు:** చరిత్ర మలుపు తిప్పిన రోజు నవంబర్ 29 అని, కేసీఆర్ ఆమరణ దీక్ష తీసుకున్న రోజని మంత్రి హరీశ్‌రావు అన్నారు. దిక్షా దివస్ సందర్బంగా సిద్దిపేట రంగాధంపల్లి అమర వీరుల స్థూపం వద్ద బుధవారం మంత్రి నివాళులర్పించారు. అనంతరం ఇంటివద్ద రక్త దాన శిబిరాన్ని తన నివాసంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐతే తెలంగాణ జైత్ర యాత్ర.. లేదంటే తన శవయాత్రగా కేసిఆర్ దీక్ష చేపట్టారని అన్నారు. ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ఆకాంక్షలు నిజం చేసిన రోజని అన్నారు. సిద్ధిపేటలో అమరణ దీక్ష కోసం వస్తుంటే కరీంనగర్ అలుగునూరులో కేసీఆర్‌ను ఆరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించారని, ఖమ్మం జైల్లో కేసీఆర్ తన దీక్ష కొనసాగించారని గుర్తు చేశారు. కేసీఆర్ పై నాటి సమైకు పాలకులు అనేక కుట్రలకు పాల్పడ్డారని, కేసీఆర్ ఆరోగ్యం క్షినిస్తుంటే, కేసీఆర్‌ను హైదరాబాద్‌కు తరలించే క్రమంలో వెలాదిగా ప్రజలు తరలి వచ్చారని తెలిపారు. దీక్ష 9, 10 రోజున కేసీఆర్ ఆరోగ్యం పూర్తిగా క్షీణించి, అసలు ఏం జరుగుతుందో అనే ఆందోళన కలిగిందని, కేసీఆర్ దీక్షతో అప్పటి హెూంమంత్రి చిదంబరం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయిందని ప్రకటించారని తెలిపారు. తెలంగాణ టాగ్ లైన్ నీళ్ళు, నిధులు, నియామకాలు నిజమైందంటే నాటి కేసీఆర్ పోరాటమే కారణమని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట వెనక్కి తీసుకోని పోక పోయి ఉంటే ఈ బలిదానాలు జరిగి ఉండేవి కావని విద్యార్థులు బలయ్యే వారు కాదని అన్నారు. కేసీఆర్ అరెస్టుతో తెలంగాణ ఉద్యమం విస్పోటనం గా మారిందని, కేసీఆర్ దీక్ష లేక పోతే తెలంగాణ రాష్ట్రమే లేదని అన్నారు. నేటి తెలంగాణ సాకారానికి, ఉద్యమ ఆకాంక్షలు నెరవేరడానికి కేసీఆర్ దీక్ష నే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, నాగిరెడ్డి, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఝరాసంగంలో కుండపోత వర్షం

### - 45.2 ఎంఎంగా నమోదు

**ఝరాసంగం- ప్రభాత సూర్యుడు:**

ఝరాసంగం మండల వ్యాప్తంగా బుధవారం గంట న్నర పాటు వర్షం దంచి కొట్టింది. దాంతో వాగు లు వంకలు పూర్తిగా జలమయమయ్యాయి. బుధవారం తెల్లవారుజా మున నాలుగు గంటల సమ యంలో వర్షం ప్రారంభమై ఉదయం ఆగిపోయింది. బలమైన ఈదురుగాళ్లు వీయ డం తో చెరకు, అక్కడ క్కడ తొగరి పంట, పాడి పశువుల పశుగ్రా సం పూర్తిగా నేలక ; రి గాయి. ప్రస్తుతం చెరకు పంట క్రషిం గ్‌కు రావడంతో వ్యవసాయ పొలాలన్నీ బురదమయం అవడంతో.. పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మం డ ల వ్యాప్తంగా 45.2 ఎమ్ఎమ్‌ల వర్షపాతం నమోదైన ట్లు మండల గణాంక అధికారి రాజేష్ తెలిపారు. ఎల్గో యి, క్రిష్ణాపూర్ క్లస్టర్ పరిధిలో 850,280 ఎక రా ల్లో చెరకుపంట సాగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే మనందరి లక్ష్యం

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ - ప్రభాత సూర్యుడు:**

తెలంగాణ అసెంబ్లీ -2023 ఈ నెల 30 వ తేదీన గురువారం జరుగు ఎన్నికల సందర్భంగా పటిష్ఠ నిర్వహణ కోసం సుమారుగా 1700 మందిపైగా సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే మనందరి లక్ష్యం అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులకు,సిబ్బందికి సూచించారు. బుధవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికల రోజు,ఎన్నికల తరువాత పోలీసుల నిర్వహించాల్సిన బందోబస్తు విధులపై ఎస్పీ పోలీస్ అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల వేళ రూట్ బందోబస్తు,పోలింగ్ స్టేషన్ బందోబస్తు, పెట్రోలింగ్ పార్టీ పోలీసులు నిర్వహించాల్సిన విధులను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచూసుకోవాలని, ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. రూట్ బందోబస్తు ,పెట్రోలింగ్ పార్టీలు ఈ రోజు నుండి వారికి కేటాయించిన రూట్ లలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గల రూట్ లలో ప్రత్యేక దృష్టి సారించాలని,ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై నిఘా పెట్టాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ,ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడినట్లయితే తక్షణమే సంబంధిత అధికారులకు తెలపాలని అన్నారు. ఓటర్లకు భరోసా కలిగించే విధంగా ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు,సిబ్బందికి తెలిపారు. అనంతరం వేములవాడ పట్టణంలోని ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచరి, సి.ఐ కరుణాకర్ లతో కలసి పర్యవేక్షించారు, ఎలాంటి సంఘటనలు జరగకుండా పలు సూచనలు చేశారు.. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచరి, సి.ఐ లు కరుణాకర్, కృష్ణకుమార్,కిరణ్ కుమార్, ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.



Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215